ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 13.03.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ నది పునరుజ్జీవనం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదిత ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం కాసేపట్లో ఆవిష్కరించనుంది.

2. రాష్ట్రంలో గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

3. రాష్ట్రం నుంచి నడిచే 3 స్పెషల్ రైళ్లను రెగ్యులర్ సర్వీసులుగా మార్చడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

4. జల్ జీవన్ మిషన్ లో భాగంగా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు అవసరమైన నిధులు కేటాయించాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి C R పాటిల్ ను రాష్ట్ర మంత్రి సీతక్క కోరారు.

------------------------------

**"MUSI INVITES"**

మూసీ నది పునరుజ్జీవనం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదిత ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం కాసేపట్లో ఆవిష్కరించనుంది. స్వచ్ఛమైన నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయనుంది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో "MUSI INVITES" పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి ముఖ్య అతిథిగా

హాజరవుతున్నారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నేతలు, పర్యావరణ నిపుణులు, ఆర్కిటెక్టులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

పిటిసి, హైదరాబాద్

--------------------------

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రాష్ట్రంలో గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోని అపోహలు సృష్టించి గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.

**డెస్క్**

------------------------------

**కిషన్ రెడ్డి**

రాష్ట్రం నుంచి నడిచే 3 స్పెషల్ రైళ్లను రెగ్యులర్ సర్వీసులుగా మారుస్తూ భారతీయ రైల్వే తీసుకున్న నిర్ణయం పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రధానమంత్రి మోదీకి, రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి 36 వేల 286 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ ను కేటాయించారని, ప్రస్తుతం రాష్ట్రంలో

47 వేల 984 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, 2 వేల 668 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40 రైల్వేస్టేషన్లను అధునాతన సౌకర్యాలతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు.

**డెస్క్**

---------------------------

**మంత్రి సీతక్క**

జల్ జీవన్ మిషన్ పై రాష్ట్రాల మంత్రులతో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి C R పాటిల్ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రజాభవన్ నుంచి ఈ వీడియో కాన్ఫెరన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ....ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు తాము ప్రతిపాదనలు పంపామని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తోందన్నారు.

**డెస్క్**

------------------------------

**ఇండస్ట్రీ ఇంటరాక్షన్ మీట్**

హైదరాబాద్ లోని CSIR లఘు ఉద్యోగ భారతి ఆధ్వర్యంలో ఈరోజు ఇండస్ట్రీ ఇంటరాక్షన్ మీట్ పేరుతో ఈరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ ఆర్ ఐ ఐ సి టి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, లఘు ఉద్యోగ భారతి ఆల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనిల్ కుమార్, సీఎస్ఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎస్ఐఆర్ ప్రగతి, అందిస్తున్న సేవలు, సాధించిన విజయాల గురించి వివరించారు. ఎమ్మెస్సీ మీ సంస్థల కోసం టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ఫెసిలిటీ సెంటర్ (TTFC

) పేరుతో ప్రత్యేక వ్యవస్థను రూపొందిచామని, దీనిని పరిశ్రమలు వినియోగించుకోవాలని సూచించారు.

**బైట్ – శ్రీనివాసరెడ్డి**

**GS/RNU/HYD**

--------------------------------

**ఇంటర్ లాస్ట్ డే**

రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి నిర్వహించిన పబ్లిక్ పరీక్షలు ఈరోజు ముగిశాయి. గత నెల 25 నుండి ఈరోజు వరకు జరిగిన ఈ పరీక్షల్లో కట్టుదిట్టమైన నిఘా కారణంగా మాల్‌ప్రాక్టీస్ కేసులు గణనీయంగా తగ్గాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు. గత సంవత్సరం నూట పదిహేను మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా ఈసారి అవి యాభై నాలుగుకు తగ్గాయి. మరోవైపు ఈరోజు జరిగిన రెండో సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు 97.09శాతం హాజరు నమోదయ్యింది.

**జీఎస్**

------------------------------

**జూపల్లి కృష్ణారావు**

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేది లేదని.. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ కొత్త భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి  మంత్రి ప్రారంభించారు.. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..

**మంత్రి జూపల్లి కృష్ణారావు బైట్**

మరోవైపు నాగర్ కర్నూల్ జిల్లా మొలచింతలపల్లి గ్రామంలో భూముల రీసర్వేపై అవగాహన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

**పీటీసీ –మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్**

--------------------------------

**రాంచందర్ రావు**

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మూసీ నది పునరుజ్జీవనం గానీ, మూసీ ప్రాజెక్టు గానీ బిజెపి ఎప్పుడూ వ్యతిరేకించలేదన్నారు. మూసీలో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని, ఆ నీరు రైతులకు సాగునీటిగా ఉపయోగపడాలని బీజేపీ స్పష్టంగా కోరుకుంటోందన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. మూసీ నది పునరుజ్జీవనం కావాలని, అయితే 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారు.

**డెస్క్**

-----------------------------

**గోదావరి పుష్కరాలు–2027**

గోదావరి పుష్కరాలు–2027 కోసం నది తీర ప్రాంతాల్లోని ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లోని కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్‌లకు కోట్లాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని... ఈ నేపథ్యంలో సమగ్ర ఏర్పాట్లు చేయాలని కోరారు.

**PTC - కామారెడ్డి/నిజామాబాద్**

--------------------------

**ప్రధానమంత్రి విశ్వకర్మ**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా కొట్లాది మంది విశ్వకర్మలు ప్రయోజనం పొందుతున్నట్లు కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. చింతకుంట 15 వ డివిజన్ లో విశ్వకర్మ యోజన పథకం క్రింద శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ కిట్లు పంపిణి చేసిన అనంతరం మేయర్ మాట్లాడుతూ.....

**బైట్ - కొలగాని శ్రీనివాడస్**

**పీటీసీ - కరీంనగర్**

------------------------------

**గవర్నర్ - పరీక్షలు**

రేపటి నుంచి ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా, తమ జ్ఞానం, ప్రతిభను చూపించే మంచి అవకాశంగా భావించాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండి, సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఆత్మ విశ్వాసం విజయానికి ముఖ్యమని గవర్నర్ పేర్కొన్నారు.

**డెస్క్**

----------------------------

**బండి సంజయ్**

పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను శ్రద్దగా రాసి ఉత్తీర్ణులు అవ్వాలని తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షించారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందు వెళ్లాలని సూచించారు. పదవ తరగతి చదివే సుమారు 20వేల మంది పేద విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించాననే విషయాన్ని

బండి సంజయ్ గుర్తు చేశారు. అంతేకాకుండా పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తాను చెల్లించానని బండి సంజయ్ గుర్తు చేశారు.

**పీటీసీ- కరీంనగర్**

--------------------------

**పదవ తరగతి**

పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. ఈరోజు కలెక్టరేట్‌లో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షా ఏర్పాట్లపై సమీక్షించారు.

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**పీటీసీ – హన్మకొండ, భద్రాద్రి**

------------------------------

**ఆర్టీసీ**

హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రికి కెనరా బ్యాంక్ అనుబంధ సంస్థ 'క్యాన్ ఫిన్ హోమ్స్' ఆద్వర్యంలో 20 లక్షల విలువైన అత్యాధునిక 'మొబైల్ డిజిటల్ పోర్టబుల్ ఎక్సరే' మిషన్‌ను విరాళంగా అందజేశారు. ఈ యంత్రాన్ని కెనరా బ్యాంక్ తెలంగాణ జోనల్ హెడ్ గూడ లక్ష్మణ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.శైలజ మూర్తి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా బ్యాంకింగ్ సంస్థలు ముందుకు వచ్చి తమవంతు సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ మిషన్ తో వార్డుల్లో ఉన్న పేషంట్ల  వద్దకే నేరుగా వెళ్లి ఎక్సరే తీసే అవకాశం ఉంటుందని, దీనివల్ల

రోగులకు త్వరగా, వైద్య సేవలు అందుతాయని అన్నారు.  కెనరా బ్యాంక్ తెలంగాణ జోనల్ హెడ్ గూడ లక్ష్మణ్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ బ్యాంక్ ముందుంటుందని తెలిపారు.

**డెస్క్**

-------------------------

**సుప్రీంకోర్టు**

సినిమా టికెట్ ధరల పెంపు కోసం 90 రోజుల ముందే అనుమతి తీసుకోవాలన్న తెలంగాణ హైకోర్టు నిబంధనపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. టాలీవుడ్ నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, పాత పద్ధతిలోనే ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలక తీర్పుతో త్వరలో రాబోయే  భారీ చిత్రాల ప్రీమియర్ షోలకు రేట్లు పెంచుకునేందుకు మార్గం సుగమమైంది.

**పీటీటీస –హైదరాబాద్**

-------------------------------

**సమీక్ష**

రాష్ట్రంలో LPG నిల్వలు, గ్యాస్ వినియోగదారులకు పంపిణీ, ప్రస్తుత పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈరోజు సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సమీక్ష చేశారు.

**డెస్క్**

----------------------------